క్లుప్తంగా

సన్మానం



జనగామ: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుట్టిన రోజు పురస్కరించుకుని జనగామ మున్సిపల్ , మార్కెట్ మాజీ చైర్మన్లు ఎర్రమల్ల సుధాకర్, వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

నియామకం



పాలకుర్తి: అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షుడిగా పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి ప్రకాశ్ నియమితులయ్యాడు. పాలకుర్తిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయ్యప్ప ధర్మ ప్రచార సభ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా చిలువేరు కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శిగా బజ్జూరి వేణు గోపాల్, సహాయ కార్యదర్శిగా రాపర్తి ఆంజనేయులు, కోశాధికారిగా రాపాక అనిల్, పీఆర్‌ఓలుగా రేపాల అశోక్, శివ సభ్యులుగా యుగేందర్, బీరయ్యలు ఎన్నికయ్యారు. జిల్లా వాలంటీర్‌గా ఆర్ ప్రదీప్, కార్యవర్గ సభ్యులుగా దేవగిరి సునీల్, దేవగిరి సంతోష్, మారం శ్రీనివాస్, నంగునూరు మహేష్, నాగేష్, నరేంద్ర, బ్రహ్మం, రాకేష్, సుధాకర్, బుచ్చిరెడ్డి, రాంమూర్తి, దయానంద్, మధుసూధన్, రత్నాకర్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన ఎం. గోవింద్, రాష్ట్ర కార్యవర్గ కోశాధికారి గంగాధర్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి



చిల్పూరు: 2014 నుంచి తన పొలం సాగుచేసుకోకుండా అడ్డుకుంటున్న వారిపై చర్య తీసుకోవాలని బాధితులు కోరారు. ఈ మేరకు సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితులు వడ్లకొండ రమేష్ తండ్రి లక్ష్మయ్య సోమవారం మాట్లాడుతూ మండలంలోని కృష్ణాజీగూడేంలోని సర్వే నంబర్ 8లో 2 ఎకరాల 25 గుంటల వ్యవసాయ భూమి తమపేర పట్టా ఉందన్నారు. కాగా, భూములు ఎక్కువ తక్కువగా ఉన్నాయంటూ చిన్నాన్న లింగయ్య గొడవకు దిగాడని తెలిపారు. దీంతో పెద్ద మనుష్యులను ఆశ్రయిస్తే తీర్పు చెప్పాల్సిన వారే 4 గుంటల భూమిలో లింగయ్య దిక్కు హద్దులు జరిపారని చెప్పారు. దీంతో పాటు సర్వే నంబరు 385లో ముగ్గురి పేర 23 గుంటలు ఉండగా అందులో దారి తీసుకున్నామని పేర్కొన్నారు. ఆ దారి కూడా పెద్దమనుషులే అమ్మించారన్నారు. దీంతో పొలంలోకి వెళ్లే దారి లేక పోవడంతో మురికి తుమ్మలు పెరిగాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఫిర్యాదులో పెర్కొన్నట్లు తెలిపారు. కాగా, గ్రామంలో కొందరు రాజకీయ అండదండలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.

పరామర్శ



కొడకండ్ల: సుదీర్ఘ కాలంగా మండలకేంద్రంలో వీఆర్‌ఏగా సేవలందిస్తూ అనారోగ్యంతో గుంటుక అంజయ్య మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్లా అన్నారు. బాధిత కుటుంబసభ్యులను సోమవారం స్థానిక నాయకులతో కలిసి వారు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నాయకులు రవీందర్, భిక్షపతి, అంజయ్య, అమరేందర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, యాకేష్ ఉన్నారు.



జనగామ: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పట్టణ నాయకులు



జనగామ: 12వ వార్డులో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



జనగామ: లేబర్ అడ్డాలో నివాళులర్పిస్తున్న డాక్టర్ రాజమౌళి తదితరులు



నోట్‌బుక్స్, పెన్నులు అందుకున్న విద్యార్థులతో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు బొడ్డు ప్రవీణ్

పేదల హృదయాల్లో చెరగని ముద్ర వైఎస్సార్

సాక్షి నెట్‌వర్క్: మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలతో పేదలు, రైతుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయాలు, కూడళ్లలో ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఆస్పత్రుల్లో పేషెంట్లకు బ్రెడ్‌లు, పండ్లు, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ప్లేట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు పేదల అభ్యున్నతి కోసం, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టి ఎంతో మంది పేదల ప్రాణాలను నిలబెట్టిన మహనీయుడు రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డాక్టర్స్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ చంద్రగిరి రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకుడు బొడ్డు ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, నాయకులు బెలిదె వెంకన్న, నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి, కొల్లూరి శివకుమార్, గుడి వంశీధర్‌రెడ్డి, వంగ యుగేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: కంచనపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నర్సింహారెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్: నమిలిగొండలో యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



చిల్పూరు: కేక్ కట్ చేస్తున్న పొట్లపల్లి శ్రీధర్‌రావు



తరిగొప్పులలో..



జఫర్‌గఢ్‌లో..



కొడకండ్లలో..



బచ్చన్నపేటలో..



లింగాలఘణపురంలో..



పాలకుర్తిలో..



దేవరుప్పులలో..

నివాళి



రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగాల కార్మికుడు గుగ్గిళ్ల కిష్టయ్య (58) అనారోగ్యంతో సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య గ్రామ కమిటీతో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.4 వేల సాయం అందజేశారు. సంఘం గ్రామ అధ్యక్షుడు తాడూరి సత్యం, కొయ్యడ యాదగిరి, తాడూరి యాదగిరి, రాములు, లక్ష్మీనారాయణ, కుమార్, ఏలియా, నారాయణ, నాగరాజు తదితరులు ఉన్నారు.

డిజిటల్ తరగతులు ప్రారంభం



జనగామ రూరల్: పట్టణంలోని శ్రీఅరబిందో పాఠశాలలో ప్రైమరీలో డిజిటల్ తరగతులు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిజిటల్ తరగతులను వన్ లర్న్ సంస్థ రీజియన్ మేనేజర్ రత్నజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి, సత్యనారాయణ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకు ఎల్లప్పుడూ సిద్ధం



మసూద్‌ను సన్మానిస్తున్న నాయకులు

బచ్చన్నపేట: ప్రజా సేవ చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని మండలంలోని ఆలింపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ మహ్మద్ మసూద్ అన్నారు. సోమవారం జీపీ కార్యాలయంలో మాజీ ఎంపీటీసీ మసూద్‌ను వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మసూద్ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల పాలనలో ఆలింపూర్, గంగాపూర్ గ్రామాల అభివృద్ధికి పాటు పడ్డానని తెలిపారు. మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, నాయకులు నర్సింహులు, కర్ణాకర్, జ్యోతి భాస్కర్, ఇక్బాల్, రాములు, శాంతయ్య, తిరుమల్‌రెడ్డి, పాపయ్య, సంపత్, పంచాయితీ కార్యదర్శి, కారోబార్ మురళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పాలకుర్తి: మండలంలోని వల్మిడి, శిరిసన్నగూడెం గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. సోమవారం గ్రామాల్లో తిరుగుతూ సమస్యలను గుర్తించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఆలయ మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ల ఆదిరాయణ, పులి గణేష్, గోనె మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెం ఉన్నత పాఠశాలకు చెందిన 2013–14 పదో తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అదేవిధంగా పాఠాలు నేర్పిన గురువులకు శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు. పూర్వవిద్యార్థులు, హెచ్‌ఎం సుకుమారి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, జలీల్, సుశీల పాల్గొన్నారు.

ఘనంగా కడియం జన్మదిన వేడుకలు

రఘునాథపల్లి/చిల్పూరు/జఫర్‌గఢ్: ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో దివ్యాంగ విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. అలాగే జఫర్‌గఢ్ మండలంలోని తిడుగు పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కోళ్ల రవిగౌడ్, జగదీష్‌చందర్‌రెడ్డి, గంగడి నర్సింహారెడ్డి, మారుజోడు రాంబాబు, గంగడి నర్సింహారెడ్డి, మారుజోడు రాంబాబు, బెలిదె వెంకన్న, లింగాజీ, గాదె రమేష్, బొల్లం అజయ్, పోకల శివకుమార్, చీమలపాటి రవీందర్, పొట్లపల్లి శ్రీధర్ రావు, కొలిపాక సతీష్, మామిడాల యాదవరెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, భిక్షపతి, మంచాల ఎల్లయ్య, నూకల ఐలయ్య పాల్గొన్నారు.



రఘునాథపల్లి: కేక్ కట్ చేస్తున్న నాయకులు

టీజీ ఎన్పీడీసీఎల్ యాప్‌లో ఫిర్యాదుల స్వీకరణ



విద్యుత్ ప్రజావాణి యాప్

జనగామ: విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై టీజీ ఎన్పీడీసీఎల్‌కు చెందిన 'విద్యుత్ ప్రజావాణి యాప్' ద్వారా ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారి వేణుమాధవ్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత నెల 17 నుంచి ఈ సేవలను ప్రారంభించామని, ఇప్పటి వరకు 43 ఫిర్యాదులు రాగా.. 15 పరిష్కరించినట్లు చెప్పారు. ప్లేస్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, అందులో విద్యుత్ ప్రజావాణి ఆప్షన్ సెలెక్ట్ చేసుకున్న తర్వాత ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ యాప్ సేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అలాగే ప్రతి సోమవారం సెక్షన్ కార్యాలయం(ఏఈ), బిల్లుల చెల్లింపు కేంద్రం(ఈఆర్‌ఓ), ఉప విభాగ కార్యాలయం(ఏడీఈ), విభాగ కార్యాలయాల్లో(డీఈ) ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, వడ్లకొండ క్వార్టర్స్ జిల్లా సర్కిల్ కార్యాలయంలో(ఎస్‌ఈ) మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

వసతి గృహంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు



జనగామ: పట్టణంలోని ధర్మకంచ ఎస్సీ బాలికల ప్రీ, పోస్టు మెట్రిక్ వసతి గృహంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీతేజ ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనతకు గురికాకుండా కిషోర బాలికలు తీసుకోవాల్సిన ఆహార నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. సామాజిక ఆరోగ్య అధికారి ఎంఎం రహమాన్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులకు గురికాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కవిత, ఏఎస్‌ఎం స్వప్న, ఆశ కార్యకర్తలు సుజాత, సునీత తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులపై దృష్టి పెట్టాలి



పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

● అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

జనగామ: పట్టణంలోని పెండింగ్ పనులపై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పి.జమునలింగయ్య అధ్యక్షతన కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆయా పార్టీల ఫ్లోర్ లీడర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మహంకాళి హరిశ్చంద్రగుప్త, వంగాల కళ్యాణిమల్లారెడ్డి, గంగరబోయిన మల్లేశ్‌తో కలిసి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట, హన్మకొండ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ వందశాతం వెలిగేలా మరమ్మతులు చేపట్టాలని, ప్రజలకు కుక్కల బెడద లేకుండా రక్షణ కల్పించే విషయమై ఆలోచించాలని చెప్పారు. వైకుంఠ ధామాల పనులు త్వరతగతిన పూర్తి చేసి, అడ్డదిడ్డంగా ఉన్న డివైడర్లను సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా పనుల పురోగతి కోసం తీర్మానం చేశారు. చర్చలో ఏఈ మహిపాల్, మేనేజర్ రాములు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లిగారి మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



స్టేషనరీ పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు



సరుకులు పంపిణీలో క్లబ్ బాధ్యులు

జనగామ: పట్టణంలోని కె.నాగరాజు పుట్టిన రోజు పురస్కరించుకుని సంజయ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పలకలు, నోటుబుక్స్, పెన్సిళ్లు, బాగ్యలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజు, సింగర్ సుధాకర్, మద్దెల కార్తీక్, బింగి నరసింహులు, సల్ల మహేష్, చిక్కుడు నగేష్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో సరుకుల..

వనిత క్లబ్ గ్రేటర్ సభ్యుడు మాదారపు రాజు–లక్ష్మీల కుమార్తె రశ్మిత పుట్టినరోజు సందర్భంగా సోమవారం కోమటిరెడ్డి సుశీలమ్మ రుద్రమదేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు రూ.5వేల విలువ చేసే కిరాణా సామగ్రి అందజేశారు. క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షురాలు డాక్టర్ మాదంశెట్టి వరూధిని మాట్లాడుతూ క్లబ్ ప్రారంభమైన ఏడాదిలోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, కార్యదర్శి అనూజ, వాసవీ క్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షుడు పడకంటి రవీందర్, మాదారపు రాజు, లక్ష్మి, ప్రమీల, విజయ, మాదారపు ప్రభాకర్, వృద్ధ శ్రమ నిర్వాహకులు తల్క లక్ష్మణ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



మధు మృతదేహం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లికి చెందిన చెన్నూరి మధు(35) భార్య కాపురానికి రావడం లేదనే మనోవేదనతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శివునిపల్లికి చెందిన మధు కట్టెలు కొట్టే పనిచేస్తుంటాడు. అతడికి హనుమకొండ మండలం తరాలపల్లికి చెందిన రమతో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే వారి దాంపత్య జీవితంలో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. మధు తరచుగా మద్యం తాగి భార్యతో గొడవపడేవాడు. ఈ క్రమంలో భార్య భర్తలు గొడవపడగా ఆమె రెండు వారాల క్రితం అమ్మగారింటికి వెళ్లింది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన మధు సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం బయటికి వెళ్లి వచ్చిన అతడి తల్లి అన్నపూర్ణ కుమారుడు ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి లబోదిబోమని రోధిస్తూ చుట్టుపక్కల వారిని పిలిచింది. వారు వచ్చి చూసేసరికే అతడు మృతి చెంది ఉన్నాడు. కాగా సమాచారం అందుకున్న ఎస్సై నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

లింగాలఘణపురం: మండలంలోని నేలపోగుల గ్రామానికి చెందిన గీత కార్మికుడు దూసరి చిన్న వెంకన్న సోమవారం తాటిచెట్టుపై నుంచి పడగా రెండు కాళ్లు విరగడమే కాకుండా నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. చిన్నవెంకన్న రోజువారిగా తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. గమనించిన స్థానిక గీత కార్మికులు వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. డాక్టర్ కల్నన్ భిక్షపతి ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. గాయాలైన గీత కార్మికుడిని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్దె వెంకట మల్లయ్య, మాజీ సర్పంచ్ దూసరి గణపతి, నాయకులు ఉపేందర్, వెంకన్న, భాస్కర్, మహేందర్ తదితరులు పరామర్శించి ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



పరామర్శిస్తున్న నాయకులు